


రామనాథం వెనక్కి తిరిగాడు. గదిలోకివెళ్ళి మంచంమీద మేను వాల్చగానే ఆలోచనలు ముసురుకున్నాయి.

అతడిచెయ్యి ఆపుకోకుండా తనూని కొకసారి నిద్రమాత్రలు పెట్టిన అలమారంవైపు పోతున్నది. ఈ సంఘటన తనకు సవాలు చేస్తున్నది. తను నలుగురిలో నిలబడలేక పోతున్నాడు. అందరిలో తనికి తలెత్తుకుని తిరగలేడు. పరాభవాగ్నిలో దహించుకుపోయే ఈ జీవితాన్ని అంతం మొందించేసే మంచిది. జబ్బుగా ఉన్న తండ్రికోసం తెచ్చిన మాత్రలలో కొన్నితెచ్చి సీసాలోవేసి దగ్గర పెట్టుకున్నాడు. వారం రోజులుగా చేస్తున్న ఈ ప్రయత్నం క్రియారూపం దాల్చలేదింకా.

చెయ్యి మళ్ళీ గూటివరకూ వెళ్ళింది.

""అందుకొని నోట్లోవేసుకో. సిగ్గుమాలిన బ్రతుకును అంతం చేసుకో." మనసు ముందుకు నెట్టుతోంది.

"నీవెందుకు ప్రాణం తీసుకుంటావు. నీవేం తప్పుచేశావు. ఆత్మహత్య చేసుకోవలసింది నీవుకాదు" బుద్ధి వెనక్కి లాగుతున్నది.

మనసు ముందుకూ వెనక్కూ ఉయ్యాలలా ఊగిపోతున్నది నరకలో శాత్రుపాటు-ఆలోచనలో అస్థిమిత్వమూ - ఏ దృశ్యముచూసినా నేత్ర పీడాకరము - ఆ పులే హంతకుల్లా కనబడటం; భగవంతుడా! ఏమిటీ ఈ నరకయాతన!

అతడి జీవితము సంతానము కలగనంతవరకూ ఏ ఒడిదుడుకులూ లేకుండా సాగింది. స్వచ్ఛమూ మధురమూ పవిత్రమూ అయిన గంగా స్రవంతిలా ప్రవహించింది. బాల్యమూ విద్యార్థి జీవితమూ చాల ఆదర్శప్రాయంగా గడిచిపోయాయి. దాంపత్య జీవితం నిత్య వసంతం.

"ఇప్పుడుమాత్రం ఏమయింది; వెర్రిమొర్రి ఆలోచనలు అంతమొందించుకో. అంతా స్వర్గంలా కనబడుతుంది." ఎవరో గదమాయించినట్టు బాధ.

పెళ్లిపాయసం పోస్తున్న కనకమ్మ తలవొంచుకు గంగరా గదిలోకి వెళ్తున్న రామనాథాన్ని చూసి తెల్లబోయింది.

"రామనాథం చూసివచ్చావా పిల్లవాడిని?" కూర్చున్న చోటినుంచే అడిగింది. "ఏమిటోనమ్మ! కొడుకు పుట్టేసరికి చెవులు వినిపించకుండా పోయినట్లున్నాయే! అవాలు లేకపోయేసరికి వాలిన పెళ్లిపాయసం గుప్పెట్లో పెట్టుకుని గుమ్మంలోనుంచే గదిలోకి తొంగి చూసింది. గోడవైపుకు ముఖం పెట్టి మంచంమీద పడుకున్న రామనాథాన్ని చూసి గతుక్కుమన్నది-ఆమె గుండె.

కనకమ్మ మనసప్పుడే శంకించటం మొదలుపెట్టింది. నలుగురు ఆడపిల్లల తరువాత ముద్దులొలుకుతూ ముచ్చటగా తన కూతురికి మగబిడ్డ పుట్టాడు. చూసి వచ్చిన అల్లుడి ముఖాన కత్తివేటుకి నెత్తురుచుక్క లేకుండాపోయిందేం?

"రామనాథం! వ్యసంగాని తగలేదు కదా! అట్లా ఉన్నావేం! తల్లీ పిల్లవాడు కులాసాయేకదూ! మీకు భోజనాలుపెట్టి అమ్మాయికి కాఫీ తీసుకుపోవాలి మంచానికి దగ్గరగా నిలబడ్డది కనకమ్మ.

"తలనొప్పిగా ఉంది అత్తయ్యా! కణతలు పగిలిపోతున్నాయి. ఓ గంటసేపు నన్ను ఒంటరిగా ఉండనియ్యి" రామనాథం ఒంటినిండా దుప్పటి కప్పుకున్నాడు.

అప్పటికప్పుడే కనకమ్మ మనసు పిల్లవాడు నక్షత్రంవైపు నడు

గుణ తీసింది. పుట్టగానే పంచాంగం చూపించింది. మాతా పితరులకు గండాలు లేవన్నారు సిద్ధాంతిగారు. జాత ము త్తవలకుకూడా ఏ విధమయిన బాధలూ లేవన్నారు. రామనాథం తలనొప్పికి ఉదయము పది గంటలకే పండిపోతున్న యెంతతప్ప మరాక కారణం అమెకు గోచరించలేదు, బారెంతకు వేళకు కాఫీ రొట్టె అందిస్తూ ఇంటి పనులన్నీ పిల్లల సహాయంతో నెట్టుకువస్తున్న కనకమ్మ మనసు ఉడుకు వరగులుగా ఉన్నది.

నరసింహం గేటుదగ్గర ఉండగానే అన్నయ్యా! తల్లినీ పిల్లవాడినీ చూసే వస్తున్నావుకదూ? ఇంటిమంది ఏమయినా తీసుకురమ్మని చెప్పిందా అన్నయ్యా! నీవు చూసివచ్చినప్పుడు పిల్లవాడు నిద్రపోతున్నాడనుకుంటా" ఆయన బదులు చెప్పకముందే వంట యింట్లోకివెళ్ళి కుంపటి రాజేసింది.

నరసింహం తలవంచుకుని లోపలికి వెళ్ళి చెప్పులు విడుస్తూ "రామనాథం వచ్చాడా?" అని ఆమె జవాబు చెప్పకముందే గదిలోకి తొంగిచూశారు. రామనాథం తల మీదకూడా దుప్పటి కప్పుకున్నాడు.

మధ్యాహ్నం భోజనంకాగానే వాకిట్లో పడక్కుర్చీలో కూర్చుని పేపరు చదువుతూఉండగా నరసింహానికి కళ్ళు మూతలుపడ్డాయి, తిరిగి ఆయన కళ్ళు తెరిచేవరికి కనకమ్మగానీ పిల్లలుగానీ ఇంట్లో లేరు. ఆయనలేచి గ్లాసెడు మంచి నీళ్ళు తాగి రామనాథం గదిలో అడుగు పెట్టాడు

అడుగుల చప్పుడుకు రామనాథం కళ్ళు తెరిచి మళ్ళీమూశాడు. నరసింహానికి సంతోషం పొంగులా పైకి లేచే వరికి కళ్ళల్లోనీళ్ళు నిలిచాయి. అప్యాయంగా రామనాథం ఒంటిమీద చెయ్యి వేసి మంచంమీద కూర్చున్నారు.

"అబ్బాయీ రామనాథం మనకు మంచిరోజులు వచ్చాయి చూశావా? వాడు ఆ పుట్టినబిడ్డ ఎంత ముచ్చటగా ఉన్నాడురా? నీవు బాగా చూసేఉంటావు సిద్ధాంతిగారింటిమంచి వస్తున్నా. శాంతి నక్షత్రం కాదన్నాడు. నీకు యోగకాలం ఆరంభమయిందని చెప్పాడు సాంసారికంగాను ఉద్యోగ పరంగాకూడా నీ జీవితం ఇప్పటినుండే బాగుపడుతుందన్నాడు. కోడలుకూడా తేలిగ్గానే ఉంది."

రామనాథం ఇంటికప్పుకేసి చూస్తున్నాడు. తండ్రిమాటలు విన్నట్టుగా ఊఁగాని ఆఁగాని అనలేదు.

నరసింహం రెండునిమిషాలపాటు ఆసుపత్రిలో ఉన్న పసిబిడ్డ రూపాన్ని స్మృతికి తెచ్చుకున్నాడు. వాలుగోళ్ళ క్రిందట కోడలికి పురుడు వచ్చినప్పటి సంగతి నరసింహానికి ఉదయంనుంచీ మనసులో మెదులుతున్నది.

నరసింహం చేతికర్ర గోడకానించి కాళ్ళు కడుక్కోవటానికి బయలుదేరారు ఆయన పెరటిద్వారం చేరకముందే కనకమ్మ "ఆ గదిలోకి వెళ్ళి నీ కొడుకు కన్న సంతానాన్ని చూడు" అంటూ దూకుడుగా లేచి వంటయింట్లోకివెళ్ళింది ఆ కోపెడికి తలుపులు గోడకు కొట్టుకుని పెద్ద చప్పుడు అయింది.

నరసింహం ఆమె మాటలు వింటూ పెరటితలుపు దగ్గర నిలిచిపోయాడు "తన కొడుకుకన్న సంతానం!" తల వంచుకుని వాళ్ళయినా కడుక్కోకుండా పురిటిగదిలోకి వెళ్ళిచూశాడు మెత్తటి పొత్తిళ్ళల్లో తల పక్కకు పెట్టుకుని హాయిగా నిద్రపోతున్నది పసిబిడ్డ వంగి బిడ్డ ముఖంలోకి చూశాడు గుండె గతుక్కుమన్నది. తప్పున ఒక అడుగు వెనక్కువేసి తలవంచుకుని గిరుక్కున వెనకు మళ్ళాడు. "ఓ భగవంతుడా మేమేం పాపం చేశాము? నా ఒక్కగానొక్క కొడుకునూ కమ్మకమ్మటి కలలు కనే ఈవయసులో ఇటువంటి సంతానంలో శిక్షిస్తున్నావా?" రెండు చేతులతో గుండెబాదుకున్నాడు." ఇది ఎక్కడి పాపం? ఎప్పటి పాపం? దీనికి


శృంగార జీవితంలో అశాంతియా?

కామ సుఖంలో బలహీనులా? నపుంసకత్వం, శీఘ్రస్ఖలనం, అతిమూత్రము, మధుమేహము, సుఖవ్యాధులు, సంతానహీనత, సుఖవ్యాధులు, మున్నగు వానితో బయటకు చెప్పలేని అశాంతి అనుభవిస్తున్నారా?–అయితే తక్షణం సంప్రదించండి

డా॥ డి. కనకారావు R M P (సెక్సు స్పెషలిస్టు)

నవజీవన చికిత్సాలయం

శేషాద్రిశాస్త్రివీధి, ఏలూరురోడ్డు :: గవర్నరుపేట, విజయవాడ – 2

ష్యూతిలేదా? నా కొడుక్కి లేదు ఆ. ఇక నాకూ నాకు" గుండెమీద చేతులతో కొట్టుకున్నాడు. రెండుచేతులతో తలపట్టుకొని కుర్చీలో కూలబడ్డాడు.

"ఇటువంటి బంగారు పాపాయిలను ఇచ్చిన దేవుడు వాళ్ళకు ముక్కారూ నిండునిండుగా ప్రసాదించకూడదూ?" గుండె నూరు ముక్కలాయిన బాధ అనుభవించాడు.

మూడవరోజు పథ్యం పెట్టేటప్పుడు తల్లి కూతుర్ని బతిమిలాడుతున్నది "అన్నం తినవమ్మా ముందు. ఏడ్చి ఏడ్చి తలనొప్పి తెచ్చుకుంటావు. నీగొంతు నారెండు చేతులతో కోశావు. ఆలోకంలో ఉన్న మీనాన్నకూడా నీ కార్యానికి దుఃఖిస్తూ ఉంటారు" కూతురికి ధైర్యం చెప్పబోయి తల్లి గుండె పగిలేటట్టు ఏడ్చింది.

వసారాలో పడకకుర్చీలో పడుకుని చుట్ట కాలుస్తున్న నరసింహం కుంచించుకు పోతున్నాడు. అందుకు ఇంటిని నరకప్రాయంగాచేస్తూ తననూ తనకొడుకునూ తిట్టిపోస్తున్న చెల్లెలు కనకమ్మ ఇటీవలి తనఇద్దరిమధ్య రక్తస్పర్శ ఏ మాత్రం లేనట్టు మాట్లాడుతున్నది. పాతిక సంవత్సరాలనాడు మూడేళ్ళ శారదను ఒడిలో కూర్చోబెట్టుకొని పెనిమిటి పోయిన దుఃఖముతో కుమిలిపోతున్న కనకమ్మను ఓదార్చి తనయింటికి తీసుకువచ్చాడు. చిన్నప్పటినుంచీ కనకమ్మది పరమశాంత స్వభావము. అత్తవారింట్లో అకర్కోటకుల దగ్గరకూడా మంచిపేరు తెచ్చుకున్నది. రూపాయలను గవ్వలుగా ఖర్చుచేసిన పెనిమిటిదగ్గర అతి ఓరిమితో మెలిగింది. ఆ కనకమ్మకూ ఈ కనకమ్మకూ ఎంతభేదం?

భార్య చనిపోయిన తరువాత ప్రపంచమంతా తనకు చీకటిచీకటిగా ఉన్నప్పుడు కనకమ్మ ప్రవేశంతో తన యింటికి కళాకాంతులు వచ్చాయి. మేనల్లుడిని తన కూతురిని ప్రేమతో, మంచి

> ఒక ఆఫీసరుగారి ముందు ఎప్రూవల్‌కోసం పెద్ద గుమాస్తా ఒక కాగితం పెట్టాడు.
>
> ఆఫీసరు :- ఏమిటీ కాగితం!
>
> గుమాస్తా :- సరోజిని తన యింటిపేరు మార్చమని పిటీషను పెట్టుకుంది.
>
> ఆఫీసరు :- ఎందుకని ?
>
> గుమాస్తా :- కొత్తగా పెళ్ళిచేసుకుంది కనక...
>
> ఆఫీసరు :- ప్రీయర్ ఎప్రూవల్ పొందిందా...
>
> గుమాస్తా :- .........
>
> ఆఫీసరు :- ఇకముందు ఇటువంటివి జరగడానికి వీల్లేదని గట్టిగా మందలించండి.

శిక్షణయిస్తూ ఆమె పెంచింది. పెదకూడా ఉన్నా ఏ లోపమూ లేకుండా ప్రేమశిక్షణతో పెరిగారు రామనాధం శారద.

అటువంటి కనకమ్మ ఇప్పుడు ఇలా మారిపోయిందేమిటి? ఎందుకు?

శారదా రామనాధంల పెళ్ళి ఆపు చెయ్యాలని నరసింహం ఎంతో ప్రయత్నించాడు "వాళ్ళిద్దరూ అన్నా చెల్లెళ్ళలా పెరిగారు. పోనీ దూరపు సంబంధాలు చూద్దాం ఏమంటావు కనకమ్మా?" ఈమాట నరసింహం పెదవిదాటక ముందే కనకమ్మ కొంగుతో కళ్ళు తుడుచుకుంటూ "పిల్ల ఉన్నది ఆ కొడుకు ఒక్కడు నాకూ ఒకపిల్ల వాళ్ళపెళ్ళికి మూడుముళ్ళూవేసి మనం కృష్ణా రామా అంటూ కూర్చుందాము. ఇప్పుడు బయట సంబంధాలకు పోయి ఏమిగబెట్టు పడతాం అన్నయ్యా" అన్నది పాలిపోగా.

నరసింహం చాలా రోజులు ఆలోచించాడు. "కనకమ్మా నీవన్నమాట నిజమే [illegible] ఇద్దరికీ పరాయి సంబంధాలైతే మనదూ ముచ్చటలూ బాగా జరుగుతాయి. అదీ కాక వాళ్ళల్లో బాధ ఏదీ కమ్మా?" అంటే ఆమె ఏంతకూ వినలేదు.

"అన్నయ్యా! నిన్ను వేడుకుంటా, నా కాపురం చెడి నీ యింటికి వచ్చాను. ఒక్కగానొక్క కొడుకు కట్టిన వాడిని. కడుపులో పెట్టుకుంటావని నమ్మాను." కన్నీరు కారుస్తూ ఆయనముందు కూలబడిపోయింది.

నరసింహం అతిప్రయత్నంగా రామనాధం చేతకూడ చెప్పించాడు.

నరసింహానికి ఆపెళ్ళి అసమ్మతమని చెప్పటానికి అంతరాత్మ ఒప్పుకోదు. ఒకరిలో ఉన్న పాలను మరొకరిలో పోసి పరిపూర్ణంగా జీవించటానికి అనువుగా వాళ్ళిద్దరినీ తీర్చిదిద్దాడు దైవము. వాళ్ళిద్దరూ ఒకరికొకరు గోరువంకల్లా ఉంటే తనూ సంతోషించినమాటే అజంట గదిలో కిచకిచలాడుతూ ఉండె తన చెల్లెలితోపాటు తానుకూడా పెరట్లో జామచెట్టుక్రింద కూర్చుని ఎంతో మురిపెంగా వాళ్ళ భవిష్యానికి పిచ్చిపలు వేశాడు.

శారదను తనకోడలిగా చేసుకున్నప్పటినుండీ ఆమెకు ఏలోపమూ జరగకూడదని ఎంతో జాగ్రత్తపడుతున్న నరసింహం ప్రకృతిచేసిన లోపానికీ వంచనకూ మోసానికి వళ్ళు పటపట కొరికాడు. గుండె ఎవరో పిండినట్లయి అబ్బా అంటూ చేత్తో సర్దుకుంటూ కుర్చీలో కూర్చుని వెనక్కువాలాడు.

తనకు ఒక్కగానొక్క కొడుకు.

అల్లారుముద్దుగా పెరిగాడు. దేవుడు ఎందుకు శిక్షిస్తున్నాడు ఇలా? ముద్దుగారిన్న వంశాన్ని నిలగతి నిలిపి అక్కడ చేస్తుకోలేక కొడుకు బాధపడిపోతున్నాడు. నిజంగా దేవుడు రామనాథానికి చేసిన శిక్షగాదు తనకు చేసిన శిక్ష. రోజుకు రోజూ కృశించిపోతున్న రామనాథాన్ని చూడవలసిన రావటమే తనకు శిక్ష. తపించిపోయి కత్తిరించిన పక్షిలా కోయవాని చేతిలోని పక్షిలా నరసింహం గుండె గిలగిల కొట్టుకు పోయింది.

అమ్మయ్య! ఆ తకాలానికి ఇప్పుడు కృష్ణపక్షము వాటిపోయింది. శుక్లపక్షము వచ్చింది. విశాఖపట్నంలో కాపురం పెట్టి నలుగురాడపిల్లలకూ ముక్కుపై పెరిగి వర్ధించి ప్లాస్టిక్ సర్జరీ చేయించాడు. అందుకు రెండెకరాలు సంతోషంగా అమ్మాడు. మాట స్పష్టంగా లేకపోయినా నలుగురు పిల్లలూ స్కూలుకు వెళ్ళుతున్నారు. తమకు ఇంటాన్ని ఆలముకు పోయిన కారుమేఘాలు విచ్చిపోయాయి. చంద్రబింబం తేజస్సులో ప్రకాశించే రోజులు వచ్చాయి. కొడుక్కు పుత్రోదయమైంది. తీర్చిదిద్దినట్టున్న అవయవాలతో శారద కొడుకును కన్నదని విన్న క్షణాన నరసింహం మనసు స్వర్గపుటంచులవరకూ పయనించి వచ్చింది.

"రామనాథం! ఏమిటిలా నిద్రపోతున్నావు లేచి కాఫీ తాగు అలా వాకింగ్ పోయి వద్దాము లే."

"తలనొప్పిగా ఉంది నాన్నా నీవు వెళ్ళరా"

"ఎనలా ఒక్కసారయినా పిల్లవాడిని చూశావురా!"

చూశావన్నట్లు తలతిప్పాడు రామనాథం.

నరసింహానికి కొడుకు జవాబు ఏ మాత్రం నచ్చలేదు. కోడలికి పురుడు వచ్చిన తరువాత నరసింహానికి ఉన్న అనారోగ్యమంతా ఈ వారంలోపల మటుమాయమయింది. మానవుడు కష్టసమయంలో విచారపడాలి సంతోషసమయంలో ఆనందించాలి. అందుకు భిన్నంగా ఉంటె మానసికారోగ్యంలో అనారోగ్యమున్నమాటే. ఉపాధ్యాయుడిగా ఆయన ఎంతోమంది పిల్లలను చూశాడు. రామనాథం మనసు బాధపడి అంతరించిపోయింది. ఇప్పుడు సంతోషాన్ని కలిగించే పరిస్థితులు ఏర్పడినా సంతోషం కలక్కుండా పోతున్నది. చెన్నైలో నిపుణ చికిత్స పిలిచే వైద్యుడిగా ఉన్నాడు రామనాథం.

స్వతః రామనాథం మరికొన్నాళ్లు ఉత్సాహంతో ... అంగవిహీనుడయిన సంతానంతో అతడిని స్వస్థత అనుమతి అదుపు చేసివేసింది.



నరసింహం మూలనున్న చేతికర్ర తీసుకుని వస్తూ గుమ్మం దాటినాడు.

రామనాథం వణ్కే వేళ్ళతో మాత్రల సీసా చేతిలోకి తీసుకున్నాడు. అంతలో కనకమ్మ హడావిడిగా గదిలోకి వచ్చింది. రామనాథం కంగారుతో సీసా దాచబోయాడు. మాత్ర వరసగా ఉండటం చేత మాత్రలు అతని చేతిలోనుండి జారి క్రింద దొర్లిపోయాయి. లేచి అవన్నీ ఏరి మళ్ళీ సీసాలో వేశాడు. కనకమ్మ పెట్టెలన్నీ పెద్దవన్నీ చేస్తూ తెరిచి బట్టలేవో తీసుకుని మూట కట్టుకు వెళ్ళింది.

రామనాథం గదిలోనుంచి బయటికి వచ్చాడు. ఇంట్లో ఎక్కడచూసినా సందడి సందడిగా ఉన్నది. ఎవరిని చూసినా హడావిడిగా తిరుగుతున్నారు. తనకిప్పుడు ఏకాంతం కావాలి. మనశ్శాంతి వెదుక్కోవాలి. దొడ్డిబయట ఉన్న కాలువగట్టుకు చేరి కాస్త ఎత్తుగా ఒక రాతిమీద కూర్చున్నాడు. అతనిని తరిమి తరిమి కొడుతున్న ఆలోచనలు కూర్పుగానే చుట్టుముట్టాయి. ప్రపంచంలో మానవుడు జీవితాంతం ఉత్తముడిగా ఉంటాడా? ఉండగలడా? లోకంలో ఎవరిని నమ్మటానికి ఆస్కారములేదా?— శారద తనను ఎంత నమ్మించింది? నమ్మించి ద్రోహం చేసింది. విశ్వాసఘాతకి."

ఆవేశంతో చివాలున లేచాడు. రామనాథం శారదను ఈ ఒక్కమాట మూలాన అడిగివెయ్యాలి. శాశ్వతంగా అందరినీ వదలి దూరంగా పోవాలి.

తెల్లవారితే పదకొండు, శారద పడి మంచంమీద పడి బిడ్డను పట్టుకుని కూర్చుంది. ఆమెకెదురుగా కుర్చీలో కూర్చుని ఆమె వంకే చూస్తున్నాడు రామనాథం. వాళ్ళిద్దరిమధ్య మౌనం గంటలు పైగా నడిచింది.

"శారదా!"

పసిబిడ్డ చేతుల్లోనే వద్దుతున్న శారద ఉలికిపడి తలెత్తింది

"కన్నవారి మొహానికి కళంకం పూసిందావు

ఏమిటన్నట్లు కనురెప్పలు పైకెత్తి చూసింది.

"అదే— బిడ్డకు వికృతమైన ముఖం రాకుండా ఉండాలని నివారించేవ కృషి నవలీకృతమైనదికదూ?"

శారద అయోమయంగా అతని ముఖంలోకి చూసింది.

"నేను గ్రహించానని తెలుసుకో" చివాలున లేచి బయలుదేరాడు. అతని చూపులోని పద్మరాగపు జ్వాల గ్రీష్మంలోని మండుటెండలా కాచాయి.

శారదకు పరిస్థితి ఏమాత్రం అర్థం కాలేదు. ఏ వంకాలేకుండా నలుగురు ఆడపిల్లల తరువాత మగబిడ్డ పుట్టితే రామనాథానికి సంతోషంగా లేదా? ఈ చిటపటలు ఏమిటి? ఎవరిమీద కోపం? ఎందుకు? పచ్చిబాలెంత తలనొప్పి వచ్చే వరకూ ఆలోచించి ఆలోచించి అలసిపోయింది.

తెల్లవారితే పురిటిస్నానం. ఆ రోజే బిడ్డకు నామకరణం చేయాలని నరసింహం కనకమ్మ హడావిడి పడుతున్నారు. తమ్ముడు యింటికి వస్తాడని పిల్లలు సంబరపడుతున్నారు.

రామనాథం భోజనానికి లేవలేదు. కనకమ్మ రెండుసార్లు వచ్చింది.

"నన్నిలా వదిలిపెట్టు అత్తయ్యా. భోజనం చెయ్యకుండా ఉంటే బాధలన్నీ ఏర్పడుకుంటాయి" గోడవైపుకు తిరిగి పడుకున్నాడు.

"పోనీ-కాఫీ తీసుకో రామనాథం. ఆ తలనొప్పి తగ్గుతుంది"

"నాకేమీ వద్దు"

ఆమె వెళ్ళిన కాసేపటికి నరసింహం వచ్చాడు.

"ఏమిట్రా రామనాథం? తలనొప్పి అయితే ఏస్ప్రో వేసుకోకూడదూ?" ఒంటి మీద చెయ్యి వేశాడు. చల్లగావుంది.

"కాఫీ తాగి పడుకో పోనీ"

## గాడిద - గుడ్డు

తండ్రి: ఒరే, అబ్బీ, గుడ్లు పెట్టే వాటిని పేర్కొనుము.

అబ్బాయి: కోడిగుడ్డు, బాతు గుడ్డు, పసిగుడ్డు. గాడిద గుడ్డు.

తండ్రి: పిచ్చి వెధవా, గాడిద గుడ్డు పెడుతుందా!

అబ్బాయి: నిజమండీ నాన్నారూ, మా తెలుగు మాష్టారు ఆ మాట రోజూ అంటూవుంటారు. వారు అబద్ధ మాడ్తారా?

"వద్దు నాన్నా నన్ను పడుకోనీయండి"

"సరేలే. రేపు పొద్దున లేచి తలంటి పోసుకోవాలి. సరిగ్గా పదకొండు గంటలకు పీటలమీద కూర్చోవాలి."

"రేపు నేను పెట్టటానికి వీల్లేదు నాన్నా. ఎవరో పైనుంచి వస్తున్నారని మా ఆఫీసరు చెప్పాడు."

"పన్నెండు గంటలకు వెళ్ళవోయ్ వద్దన్నదెవరు?"

నామకరణానికి కొత్తబట్టలు కట్టుకుని ముఖం ముడుచుకుని కూర్చున్నాడు రామనాథం. శారద పిల్లవాడిని ఒళ్ళో పడుకోబెట్టుకుని కూర్చుంది. ఆమె ముఖం దాగా వికసించిన తెల్లతామర పూరేకులా ఉన్నది. ఆమె విశాల నయనాలు మరింత విశాలమయినాయి. ప్రసవ పూర్ణాంగాలలో నవచైతన్యం తొణికిసలాడుతున్నది. వదులుగా జారుముడి వేసుకున్నది. ముంగురులు ముఖంమీద లాస్యం చేస్తున్నాయి. చిరునవ్వు పెదవులమీద చిందులాడుతున్నది.

క్రీగంట ఆమెనుచూస్తూ తల వంచించాడు రామనాథం.

పురోహితుడు పిల్లవాడికి పెట్టబోయే పేరు బియ్యంలో వ్రాయమన్నారు.

"ఏకేరయినా కొత్తపేరు పెట్టాలని ఉన్నదా చెప్పు? ఏ పేరయినా వెంకటేశ్వరుడి పేరు తరవాతనే." వరసింహం ఉత్సాహంతో, చెప్పుకుపోతున్నాడు.

రామనాథం బియ్యంలో ఉంగరంతో పిచ్చిగీతలు గీస్తున్నాడు.

"అబ్బాయీ పెద్దవాళ్ళం చెపుతున్నాం విను. మా నాయనగారిపేరు పార్వతీశం గారు. వెంకట పార్వతీశం అని వ్రాయి. నీ కిష్టంలేకపోతే మరో పేరుపెట్టి పిలుచుకో."

రామనాథం ముఖంలో విరిసిన హాసము లాస్యం చేసింది. తలవంచుకుని తండ్రి చెప్పినట్లు చేశాడు.

శారద గదిలో దీపం మిణుకు మిణుకుమంటున్నది. పిల్లవాడిని పక్కలో పడుకోబెట్టుకుని నిశ్చింతతో నిద్రపోతున్నది శారద. తండ్రిగదిలో అలికిడిలేదని గ్రహించిన రామనాథం మెల్లిగా శారద గదిలోకి వెళ్ళాడు. టార్చిదీపంవేసి పిల్లవాడిముఖం పరీక్షగా చూశాడు. పసిపిల్లలను ఇదివరలో ఎప్పుడూ అంతదగ్గరగా అతడు చూడలేదు. ఆ ముఖం ఎక్కడో చూసినట్టు అనిపించింది. చప్పున వెనక్కు తిరిగాడు.

"ఆ పోలిక ఎక్కడో బాగా చూసినట్లుందేం?"

"ఎక్కడ?"

"ఎప్పుడు?"

"ఎవరిది?"

గదిలో పడక్కుర్చీలో మేనువాల్చాడు. ఒక ప్యాకెట్టు సిగరెట్లు మసి అయిపోయాయి. అతని మనసులో నవనవ భావాలు పోషిస్తున్నాయి. ఆలోచనలు అలల్లా పైకెగిసిపడుతూ ఒడ్డుకు చేరక ముందే విరిగిపడుతున్నాయి. గతస్మృతులు మాతృత్వాన్ని పుంజాకుని తరంగాలవలె వచ్చి అతని హృదయాన్ని కలచి వేస్తున్నాయి.

ఆషాఢ మాసంలో రామనాథం విశాఖపట్నంవెళ్ళి తిరిగివస్తూ రాజమండ్రిలో ఒకపూట ఆగాడు. స్నేహితుడు ఆ పూట తన పినతండ్రి ఇంటికి వెళ్ళుతూ రామనాథాన్నికూడా భోజనానికి తీసుకు వెళ్ళాడు. తీరా భోజనానికి కూర్చున్న తరవాత వడ్డించిన మనిషి శారద. రామనాథాన్ని అక్కడ చూసి ఆమెకు కలిగిన విస్మయమూ తొట్రుపాటూ వదనంలో తెలుస్తూనే ఉన్నది. చేతులు వణుకుతున్నాయి. నెయ్యి ఒకచోట వెయ్యాలను కుంటే మరోచోట పడుతున్నది.

రామనాథం తెలియనట్టే భోజనంచేసి బయటపడ్డాడు.

శారదకు కడుపునొప్పి వస్తున్నదనీ ఒకచిన్న ఆపరేషను కావలసి ఉన్నదనీ కాంతమ్మ అప్పుడప్పుడు అంటూ వుండేది. ఒకసారి మరీ ఎక్కువగా నొప్పివచ్చి వారంగురోజులు లేవలేదు. విశాఖపట్నంలో ఆపరేషనుకు ఏర్పాటు చేశాడు వరసింహం. ఆపరేషను తరవాత డాక్టరు రెస్టుకావాలన్నారని విజయనగరంలో ఉన్న తన పినతల్లి కొడుకు ఇంట్లో దిగవిడిచి వచ్చాడు. "డాక్టర్లు ఆరునెలలు చాలన్నారు కాని అబ్బాయీ! మరో రెండు నెలలు ఉండనీయరా మరీ బలహీనంగా ఉంది. ఇక్కడ పిల్లలతో చాకిరి చెయ్యలేకుండా ఉన్నాది" అన్నాడు.

పది నెలల తరువాత శారదవచ్చింది. మనిషి బాగా ఆరోగ్యంగా ఉన్నట్టు కనబడి పాలిపోయినట్టుండే ఆమె ముఖం లోకి కొత్తరకము వచ్చింది. నూత్న యౌవనంతో మిసమిసలాడే సౌందర్యం తయారయింది.

విజయనగరంలో వున్నదినాలలో తను ఎన్నో ఉత్తరాలు వ్రాశాడు: ఒక్కదాని కయినా జవాబులేదు. కుటుంబ వాసనల మంచి దూరంగా కొంతకాలమయినా ఉండాలనుకుందేమో. రాజమండ్రి ఎప్పుడు వచ్చింది? తన ఉత్తరాలేమయి నట్టు?



రామనాథం ప్రశ్నలకు జవాబు దొరకటంలేదు, తలంతా వేడెక్కింది.

పిల్లవాడు లేచాడు. ఆ ఏడుపుకు శారదకూడా లేచింది పిల్లవాడికి పాలిచ్చి పడుకోబెట్టింది. ఓరవాకిలిగా ఉన్న తలుపు సందులోనుంచి దీపము కనపడుతోంది శారద లేచి తలుపు తెరిచింది. రామనాథం మెలకువగానే ఉన్నాడని తెలుసుకుంది. సిగరెట్లనుసిచూసి రెండు పాకెట్లయినా కాల్చి ఉంటాడనుకుంది.

"ఇవాళ ఇంత తొందరగాలేచి కుర్చీ మీదకి వచ్చారేం? కొత్త పనులేమయినా తెచ్చారేమిటి?"

ఆమెను చూడగానే ఘోరవిషాలు గ్రక్కే కుపిత భుజంగాలవలె ఉద్రిక్త భావాలు బుస్సున పైకి లేచాయి అతని మస్తిష్కంలో, ఆమె అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పటానికి అసహ్యము వేసింది. ముక్కు ముడతలు పడ్డది.

"లేవటమేమిటి? అసలు నిద్ర పోవిదే!" అన్నాడు ముఖం ముడుచుకొని.

33

"ఎందుకురా! అమ్మ. అన్నది మీరు మాతో ఉంటున్నారని ఏమిటసంగతి" రామనాథం మమతాయింపుతో అమె అమ్మాన్ని అడుగు ముందుకు వేస్తు న్నది.

"నా మనసేం లేదు. నేను రేపు ఊరికి వెళ్ళుతున్నాను" తన మనసులో ఉన్న ఆలోచన్ని వెళ్ళగక్కాడు.

"ఇంట్లో రాగాలేదంటూ ఈ ప్రయాణమేమిటి?" అమె వింటున్న మనూ, అతడిని ప్రశ్నించే పద్ధతి అమె ముఖంలోకి చూసి "ఓ-ఏమిటో కోపం" అనుకున్నాడు ఇదివరలో అయితే ఆ కోపాలు మరిసి అతిదంత దూరంలో ఉండగలిగేవాడుకాదు ఇన్నాళ్ళు ఎంతవంగ వాడితే అనుకున్నాడు మనసులో.

"ఇంట్లోనుంచి బయట పడితేగాని మనసుకూ దేహానికీ స్వస్థత చిక్కదు."

"అనుకున్నవని జరిగితేనేగాని కొంద రికి మనసు తేలికగా ఉండదు. మీకు వెళ్ళాలని అంతగా ఉంటే వెళ్ళండి"

తను వెళ్ళటోకే శారదకు హాయిగా ఉంటే ఉట్టున్నది. రామనాథం చేతిలో ఉన్న సిగరెట్టుముక్క కసికొద్దీ కిటికీ లోంచి బయటికి విసిరాడు.

"అప్పాయిని చూశారా? ఎప్పుడయినా అంత పసిబిడను మీరు ఎత్తుకున్నారా? ఎత్తుకు రావా?" అప్పాయికి ఎంత వెంట్రుకలు ఒత్తుగా ఉన్నాయనీ ఎనిమిది పౌండ్ల బరువు ఉన్నాడనీ, అన్నిటికంటె ముఖ్యమయినది ముక్కు నోరు వింత అంగా ఉన్నాయనీ చెప్పి తన సంతో షాన్ని అతడితో పంచుకోవాలని ఆమెకు కలిగింత పదిరోజులూ మండి ఆత్రంగా ఉంది. ఆ పదిరోజులలో ఒక్కటంటే ఒక్కసారి ఏడవని కదల్పకుండా అర నిముషం ఉయ్యాలలోకి తొంగిచూశాడు రామనాథం.


ఉవ్వొంగిన ఆనందోత్సాహంతో శారద తన గదివైపుకు అడుగులు వేస్తు న్నది పిల్లవాడిని తీసుకురావ టానికి.

"వద్దు"

శారద ఉలిక్కిపడి వెనక్కు తిరిగి చూసింది రామనాథం చివాలున కుర్చీలో నుంచి లేచి బయటకు వెళ్ళాడు.

మధ్యాహ్నం నరసింహం కాఫీగా కాఫీ తాగుతున్నాడు గదవమీద కూర్చుని. కనకమ్మ నవ్వుముఖంతో గోడకానుకుని కూర్చున్నది. పిల్లలు నలుగురూ పసిబిడ్డ మంచందగ్గర చేరారు.

ఉదయంనుంచీ ఇంటికిరాని రామ నాథాన్ని గురించి ఆలోచిస్తున్నది శారద. ఈ విడమచూసి నరసింహం సంబర పడిపోతున్నాడు. కనకమ్మ సరే సరి. ఆమెకు కాలు నేలమీద ఆనటం లేదు. అన్నగారిమీద గౌరవం హెచ్చింది. ఆ బిడ్డమీద ప్రేమ క్షమా వాలు ఉమడించాయి. పిల్లలమీద అపేక్ష పొంగిపోతున్నది. శారద అదృష్టాన్ని వేనోళ్ళ పొగుడుతున్నది. ఈ మార్పు శారదకెంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తు న్నది.




మధ్యాహ్నం మూడుగంటలవేళ తలు పులు తోసుకుంటూ రామనాథం గదిలోకి వచ్చాడు, శారద పిల్లవాడిని పక్కలో పెట్టి గదిలోకి వెళ్ళేసరికే పెట్టె సరుకుని పక్క చుట్టచుట్టుకున్నాడు. బంతిలో సామాను పెట్టించుకుంటూ ఉండగా నర సింహం బయటికివచ్చి "ఎన్నాళ్ళురా నీ ప్రయాణం?" అడిగాడు.

"వచ్చేఏడు నాకు ప్రమోషను వస్తుం దట. అందుకని ఇప్పుడు మద్రాసు ట్రైనింగుకు పంపుతున్నారు. ఒక ఏడాది పట్టొచ్చు" సమయానికి తనకామాట తోచినందుకు రామనాథం మనసులో సంతోషపడుతూ ముందడుగువేశాడు.

"ఇన్నాళ్ళనుంచీ ఆ మాట చెప్పవేం?" నరసింహం వాకిట్లోకి వచ్చాడు.

"నాకిప్పుడే తెలిసింది" రామనాథం అందరివైపూ ఒక్కసారిచూసి బండి యెక్కాడు.

కాలినడకన అడ్డదారిగుండా నరసింహం స్టేషనుకు చేరుకునే టప్పటికి రైలుగంట లేటని తెలిసింది. ప్లాటుఫారం టికెట్టు కొనుక్కుని లోపలికి వెళ్ళి రైలింగు దూరముందర నిలబడి ఉన్న రామనాథం భుజమ్మీద చెయ్యి వేశాడు.

రామనాథం గతుక్కుమన్నాడు.

"మీరు ఎందుకు వచ్చారు నాన్నా యిప్పుడు?" అయిష్టంతో కుర్చీ చూపించాడు కూర్చోమని.

"రామనాథం నావంకచూడు నీవు నిజంగా మద్రాసు వెళ్ళాలనే బయలుదేరావా? ఎందుకీ అబద్ధం? నీ సంగతంతా ఈ పదిరోజులనుంచీ నేను కనిపెడుతునే ఉన్నా. నాకోసం తెచ్చిన నిద్రమాత్రలు కొన్ని సీసాలో తీసుకుని తిరుగుతున్నావు. నీ ఆఫీసుకు నిన్న వెళ్ళి కనుక్కున్నా." గబగబా నడిచి రావటం వల్ల నరసింహానికి ఆయాసం వచ్చింది, రామనాథాన్నిచూడగానే ఉద్రేకం వచ్చింది. ఆపరేషను చేయించుకుని మానుపడుతున్న గాలి మీద లేచిన వారి పుండు సలపటం మొదలుపెట్టింది. ఉత్తరీయంతో ముఖమంతా ఒక్కసారి తుడుచుకుని రెప్పలార్పుకుంటూ కళ్ళల్లో ఊరుతున్న చెమ్మని పైకి పొంగనీయకుండా అణచిపెడుతున్నాడు.

"నీవు రాజీనామాయిచ్చి వెళ్ళిపోతున్నట్టు ఆఫీసులో చెప్పారు. అసలు విషయానికి వద్దాం. నీ సంతానాన్ని దుర్దశనుండి తప్పించాలని ఒక జ్యోతిష్కుడికి సలహా అడిగాను. మామూలుగా కాన్పు వచ్చే నెల తప్పించి చూడమన్నాడు. ఆ నెల తప్పితే ఆ లోపము పోవచ్చునన్నాడు. కేవలము ఇది ప్రయోగము మాత్రమే అందుచేత శారదకూ నీకూ చెప్పకుండా అలా చెయ్యవలసి వచ్చింది ఫలితం చూశావుగా."

రామనాథం ఈమాటలు వినపడనట్టూ తనకేమి పట్టనట్టూ అంతదూరానఉన్న రైలుపట్టాలవైపు చూస్తున్నాడు.

"శారదకు ఏదో జబ్బుఉందని చెప్పి అంతదూరాన ఉంచి టానిక్కులు ఇప్పించాను. రాజమండ్రిలో శారద ఉన్నదంటే నీవు వెళ్తావని విజయనగరంలో ఉన్నదని చెప్పాను. మనమందరమూ పడిన కష్టాలకు దేవుడు సత్ఫలితాన్ని యిచ్చాడు."

"తండ్రివైపు అనుమానంగా చూశాడు రామనాథం.

"అసలు నీకీ విషయమంతా ముందే చెప్పవలసింది. పిల్లలకు నమ్మకాలు ఉండవని చెప్పలేము. శారద మొండికేసింది. దాన్ని ఒప్పించేసరికి పెద్దలు దిగివచ్చారు. అయినా అసలుసంగతి మీ యిద్దరికో చెప్పకపోవటం నాతప్పే చెప్పానుగా ఇదంతా ప్రయోగమేనని. నామటుకు నాకే నమ్మకం లేకపోయింది.

"మనుష్యుల్ని నమ్మించటానికి పెట్టెలో పాతబట్టలు పెట్టుకున్నావు. నీవు బయలుదేరింది మద్రాసుకుకాదు. ఆ రైలు కది మనుష్యుల్ని నమ్మించి చీకటిపడగానే రైలుకింద పడాలని వచ్చావు. నీకు అంధర్మా. అటువంటి పిల్లలే పుత్రకారన్న వైరాగ్యానికి వచ్చావు. చక్కగా పుట్టిన పిల్లవాడిని చూడగానే శారదను అవమానించావు."

నరసింహానికి ఎలా తెలిసిందన్నట్టుగా ముఖం పైకెత్తి అతని కళ్ళల్లోకి సూటిగా చూశాడు రామనాథం.

"ఇదిగో ఉత్తరం, విషం కలుపుతూ శారదకు నీవురాసిన ఉత్తరం. అది చూసుకోవాలనీ కుళ్ళికుళ్ళి ఏడవాలనే రాసి దిండుకింద పెట్టావు. శారద చూడకుండా నేను జాగ్రత్తపడ్డాను. మేమందరమూ ఎంత సంతోషపడుతున్నామో నీవంత అనుమానానికి లోనవుతున్నావు"

తలవంచుకుని పాంటుజేబులోకి చెయ్యిపోనిచ్చాడు రామనాథం.

"రాధా!"

నరసింహానికి కొడుకును ఆప్యాయంగా పిలవాలంటే రాధా అనటమూ అలవాటు రామనాథం తల్లి అతడిని అలా పిలిచి చిన్నప్పుడు ఆడపిల్లలా బట్టలు వేసి అలంకారంచేసి ఆనందించేది.

రామనాథం ఆ పిలుపుకు కరిగిపోయాడు. తల్లి కళ్ళల్లో మెదిలింది "నాన్నా" అంటూ తండ్రిని కౌగలించుకున్నాడు. తండ్రి తన బలహీనమైన చేతులతో కొడుకును గుండెకు హత్తుకుంటూ "సంతానాన్ని శిక్ష చేసుకోకు. ఇంటికి పోదాంపద" వీపుమీద చెయ్యివేసి నిమిరాడు. కుమారుడి వేడివేడి కన్నీళ్ళతో ఆతడి కండువా తడిసి ముద్దయింది.

సాంధ్య కిరణ సమేతుడయిన రవి తండ్రి కొడుకులను ఇంటివరకూ సాగనంపాడు. ఆప్యాయంగా కబుర్లు చెప్పుకుంటూ ఇంటికివస్తున్న వాళ్ళనుచూసి "రైలు తప్పిందా ఏమిటి" అన్నది కనకమ్మ. ★

---

యల్లయ్య : [illegible]సంబంధం దొరికిందిరా, ఇల్లు నరకం అయిందనుకో...
నా జీవితం పాడైందిరా.
పుల్లయ్య : తొందరపడి, విడాకులిచ్చేవ్. ఇతరోళ్ళజీవితం పాడవుతుంది!